# Envoys of four Nations present Credentials to the President of India

October 26, 2021

## భారత రాష్ట్రపతికి తమ నియామక ధృవీకరణ పత్రాలను నివేదించిన నాలుగు దేశాల రాయబారులు

అక్టోబర్ 26, 2021

గ్రాండ్ డచీ ఆఫ్ లగ్జెంబర్గ్, రిపబ్లిక్ ఆఫ్ స్లోవేనియా, ఇజ్రాయెల్ మరియు అరబ్ రిపబ్లిక్ ఆఫ్ ఈజిప్ట్‌లకు చెందిన రాయబారుల నియామక ధృవీకరణ పత్రాలను నేడు (అక్టోబర్ 26, 2021) రాష్ట్రపతి భవన్‌లోని అశోక హాల్‌లో జరిగిన కార్యక్రమంలో భారత రాష్ట్రపతి శ్రీ రామ్ నాథ్ కోవింద్ ఆమోదించారు. కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి తర్వాత భౌతిక (ఫిజికల్) విధానంలో ఇటువంటి కార్యక్రమం జరగడం ఇదే తొలిసారి. నియామక ధృవీకరణ పత్రాలను సమర్పించిన వారు:

1. గౌరవనీయ Ms. పెగ్గీ ఫ్రాంట్‌జెన్, గ్రాండ్ డచీ ఆఫ్ లగ్జెంబర్గ్ రాయబారి
2. గౌరవనీయ Ms. మాటెజా వోడెబ్ ఘోష్, రిపబ్లిక్ ఆఫ్ స్లోవేనియా రాయబారి
3. గౌరవనీయ శ్రీ నావోర్ గిలాన్, ఇజ్రాయెల్ రాయబారి
4. గౌరవనీయ శ్రీ వాయెల్ మహమ్మద్ అవాద్ హమీద్, అరబ్ రిపబ్లిక్ ఆఫ్ ఈజిప్ట్ రాయబారి

ఈ నియమాక ధృవీకరణ పత్రాల సమర్పణ అనంతరం, నాలుగు దేశాల రాయబారులతో విడివిడిగా రాష్ట్రపతి సంభాషించారు. తమ నియామాల పట్ల రాష్ట్రపతి రాయబారులను అభినందించారు అలాగే ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో విజయం సాధించాలని ఇంకా తమ శ్రేయస్సు అలాగే స్నేహపూర్వక ప్రజల పురోగతి మరియు సుసంపన్నతల కోసం ఆకాంక్షించారు. రాష్ట్రపతి తన సంభాషణల సందర్భంగా ఆయా దేశాలతో భారత్ సన్నిహిత సంబంధాలను కలిగి ఉన్న విషయాన్ని అలాగే భారత్‌కు వాటితో ఉన్న బహుముఖ సంబంధాలను ప్రధానంగా పేర్కొన్నారు.

ఆయా దేశాల రాయబారుల ద్వారా రాష్ట్రపతి తమ దేశ నాయకత్వాలకు తన వ్యక్తిగత శుభాకాంక్షలను కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాయబారులు భారత్‌తో తమ సంబంధాల బలోపేతంలో కలిసికట్టుగా కృషి చేయడానికి కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు.

**న్యూఢిల్లీ**

**అక్టోబర్ 26, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.